
www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 8 మార్చి 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





శానిటేషన్ సిబ్బందికి సూచనలు

నెల్లూరు : క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా చేపడుతున్న డోర్ టు డోర్ చెత్త సేకరణతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అంది స్తున్నామని, యూజర్ చార్జీల చెల్లింపుతో నగరాభివద్ధికి ప్రజలంతా సహకరించేలా అవగాహన పెంచాలని శానిటేషన్ సిబ్బందిని కమిషనర్ హరిత ఆదేశించారు. కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో పారిశుద్ధ్య విభాగం పురోగతిపై అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ కమి షనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ వెంకట రమణ, శానిటరీ సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

మగువా.. మన్నించవా..!

మగువ..మగవానికి ధీటుగా అన్ని రంగాల్లో ముందుకు సాగుతోంది..పొలం పని నుంచి అంతరిక్షయాత్ర వరకు తానేమి తక్కువకాదంటుంది..సమాజం మారుతున్నా... సాంకేతికంగా పెరుగుతోన్న...ఒక్క విషయంలో మాత్రము వివక్ష ఎదుర్కొంటుంది. పనిచేసే చోట, అక్కడ, ఇక్కడ తేడా లేకుండా లైంగికదాడులకు గురవుతోంది. మద్యం మత్తులో వావివరస మరచి ప్రవర్తిస్తున్నారు. చట్టసభల్లో రిజర్వేషన్ కోసం పోరాటాలు సాగుతున్నాయి. రిజర్వేషన్తో పదవులు దక్కినా భర్త చాటు భార్యలుగా మిగిలిపోతున్నారు. ముందుకు ముమ్ముందుకు రావాలి..పురుషునితో సమానంగా హక్కులు సాధించుకోవాలి, ముందుకు సాగాలి..

◆ పెరుగుతోన్న లైంగిక దాడులు

◆ రాజకీయాల్లో మగవాని చాటునేనా

◆ నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. రాజకీయనేతలు, అందరూ ఈ ఒక్కరోజు మహిళల గురించి పెద్దగా మాట్లాడుతున్నారు. ఒకప్పుడు వంట ఇంటికే పరిమితమైన మహిళలు ఇప్పుడు సమాజంలో సగభాగమైంది. కేవలం 30ఏళ్ల కాలంలోనే ఎంతో మార్పు వచ్చింది. ఆడబిడ్డ సైకిల్తొక్కితేనే చిత్రంగా చూసే చోట, స్కూటర్, ఆటో, కారు, విమానాలు, రైళ్లతోపాటు అంతరిక్షంలోనూ అవలీలగా అడుగు పెడుతోంది. పురుషునితో సమానంగా అవకాశాలు అంది పుచ్చుకుంటుంది. ఇంత ఎత్తు ఎదిగినా ఒక్క విషయంలో మాత్రం ఇంకా వెనుకనే ఉంది. పసిపాప, చిన్న, పెద్ద, ముసలి అనే తేడా లేకుండా మహిళలపై లైంగికదాడులు కొనసాగుతున్నాయి. ఢిల్లీలో నిర్భయ సంఘటన జరిగిన తరువాత ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టంతోనైనా మగవారిలో మార్పు వస్తుందని అందరూ ఆశపడ్డారు. చట్టాలు సక్రమంగా అమలు జరగకపోవడంతో ఇంకా దాడులు పెరుగుతున్నాయి. బుజబుజ నెల్లూరులో వరుసకు మామ అత్యాచారయత్నం చేసి, యాసిడ్ పోశారు. చెన్నయ్ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి తది శ్వాసవిడిచింది. నెల్లూరులో మూడేళ్ల పసిపాపపై లైంగిక దాడికి పాల్పడ్డారు. 70 సంవత్సరాల అవ్వపై మరో వ్యక్తి అఘాయిత్యం చేశారు. ఇది మహిళ విషయం కోర్టోయి చేస్తున్న తప్పుకన్నా మద్యం, గంజాయి, వంటి



మత్తుపదార్థాలు మరో కారణంగా చెప్పొచ్చు. చట్టాలు కఠినంగా అమలు జరగకపోవడంతో ఇలాంటి తప్పులు జరుగుతూనే ఉన్నాయి. మహిళ ఆర్థికంగా తిరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని బాపూజీ కలలు కన్నారు. పట్టపగలే రోడ్లపై తిరిగే పరిస్థితులు కనిపించడం లేదు. మహిళల్లో చైతన్యం రావాలి, తమను తాము కాపాడుకునేలా తయారు కావాలి. అప్పుడే మహిళ స్వేచ్ఛగా, ధైర్యంగా సమాజంలో తిరగ గలదు.

కూలీలోనూ వివక్షతే..

మహిళలు పురుషులతో సమానంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఒకే పని ఇద్దరు చేస్తే వేర్వేరుగా కూలీలు ఇవ్వడంలోనూ మహిళలను చిన్న చూపు చూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో మహిళల పాత్ర చాలా పెద్దది. నారేతలు, కలుపు తీయడం, పైరు కోయడం, వంటి అన్ని పనుల్లో మహిళలున్నా పురుషులతో సమానంగా కాకుండా తక్కువ కూలీలు ఇచ్చి పనులు చేయించుకుంటున్నారు. నెల్లూరు నగరంలో కేవలం షాపుల్లో పనిచేసే మహిళలే సుమారు ఐదు వేల మంది వరకు ఉంటారు. వీరు ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తున్నా అతి తక్కువ జీతం ఇచ్చి మహిళల శ్రమను దోచుకుంటున్నారు. కనీసం పది నిమిషాలు కూర్చోడానికి అవకాశం లేకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారు. భవన నిర్మాణ రంగంలోనూ మహిళలు ప్రధానంగా ఉన్నారు. కూలీ పనుల్లో తేడా కనిపిస్తోంది. పురుషులతో సమానంగా వేతనం ఇవ్వడం లోనూ వివక్ష చూపుతున్నారు.

భర్త వెనుకేనా.. ముందుకురారా..!

రాజకీయంగా మహిళలు ముందుకు రావాలని అందరూ కోరుకుంటారు. అనేక రంగాల్లో ముందున్నారు. రిజర్వేషన్ల కారణంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సగం మంది మహిళలు ఎన్నికయ్యారు. జెడ్పి చైర్మన్, మేయర్, ఎంపిపి, ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్లు సుమారు 8500 మంది ఎన్నికైతే. అందులో 4,250 మంది మహిళలు ఎన్నికయ్యారు. మంచి పరిణామం. ఇప్పటికీ భర్తచాటు భార్యలుగానే పాలన సాగిస్తున్నారు. కుర్చీల్లో ఉంటున్నారు తప్ప, పాలన విషయంలో భర్తలు పెత్తనం చేస్తున్నారు. ఇది మారాలి. మహిళలకు పాలనలో స్వేచ్ఛ ఇవ్వాలి. అప్పుడే మహిళ ముమ్ముందుకు ఎదుగుతోంది..

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి..!

పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి - జిల్లాలో ముమ్మరంగా ప్రచారం



17వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మీగడవెంకటేశ్వర్లరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా వైసిపి ప్రభుత్వ వికృత విధానాలపై చట్ట సభల్లోనూ, బయట రాజీలేని పోరు సాగించి ఉద్యోగ, కార్మిక, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించుకోవచ్చని పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగరంలోని స్థానిక17వ డివిజన్ పరిధిలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిరుద్యోగ సమస్యలను గాలికొదిలేసిందన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు నెల ఒకటో తేదీని వేతనాలు అందించలేని దుస్థితికి చేరిందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ అవసరాలకు వినియోగించుకొనేందుకు దాచుకున్న నగదును దొడ్డిదారిన వాడుకోవడం దారుణ మన్నారు.ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే పోలీసుల సహాయంతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. చట్ట సభల్లో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారు లేకపోవడంతో వికృత నిర్ణయం తీసుకుంటూ వికృత పాలన చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో 13న పిడిఎఫ్ అభ్యర్థులకు బరిలో ఉన్న తనను, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఎంఎల్‌సి ఎన్నికల కమిటీ కన్వీనర్ ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ నకిలీ ఓట్లు పుట్టించి , గుర్తింపు కార్డుల ద్వారా దొంగ ఓట్లు వేయించాలని ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ అక్రమాలను ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు కట్టా సతీష్ , పలు వురు సిపిఎం, సిఐటియు, డివై ఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక 28వ డివిజన్ లోని కేశవుల నగర్ ప్రాంతంలో సిపిఎం నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, సిఐటియు ఎపి మార్కెట్ శాఖ కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు కార్యకర్తలు కోటపాటి రఘు రాములు, కే. తిరుపతిరావు, ఎం వెంకటనారాయణ పాల్గొన్నారు.

26 వ డివిజన్ వేదయాపాలెం, త్యాగరాజ నగర్ నందు గల సచివాలయాల కేంద్రాలల్లో సిఐటియు ఆధ్వర్యంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు మద్దతుగా కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతోటి సంపత్ కుమార్, శాఖ కార్యదర్శి ఎస్.కె. కాలేషా, పులి మి. నరసింహారెడ్డి, బి. వెంకటేశ్వర్లు, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

27. వ డివిజన్ రెవెన్యూ కాలనీ. పోలీస్ కాలనీ. పిడిఎఫ్ (గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్ రెడ్డి గారికి, (పట్టభద్రులు) బ్యాలెట్ నెంబర్ 21.టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోక్కిరెడ్డి బాబురెడ్డి (ఉపాధ్యాయ) బ్యాలెట్ నెంబర్ ౩6 గార్ల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు.కొండాప్రసాద్. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మని. కుమార్ మేస్త్రి. రవి మేస్త్రి. సిఐటి యు నాయకులు మల్లికార్జున్. పోల్ రెడ్డి. బాల నరసింహులు. రిక్షా యూనియన్ నాయకులు నారాయణ.పాల్గొన్నారు.

30 వ డివిజన్ వైఎస్ఆర్ నగర్ ప్రాంతంలో పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కండె కోటేశ్వరరావు, బద్వానాయకులు సుధా, భారతి, పెంచలయ్య, వనక్కిని, కల్యాణ్యమ్మ పాల్గొన్నారు



నెల్లూరులో..



ఉలవపాడులో..



కందుకూరులో...

కందుకూరు : కందుకూరు పట్టణంలో సాయినగర్, కోవూరు రోడ్డు కృష్ణ నగర్, ఎర్ర గుంట పాలెం, నాంచారమ్మ కాలనీ లో పిడిఎఫ్ అభ్యర్థులు మీగడ వెంకటేశ్వర రెడ్డి ఉపాధ్యాయ నియోజక వర్గం అభ్యర్థిగా బాబు రెడ్డిలను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ప్రచార కన్వీనర్ జి వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు దాసరి రామమూర్తి, ఉపాధ్యాయ నేతలు పిజే విలియం, ఎం రమేశ్ , అద్దంకి వెంకటేశ్వర్లు డి సాధన ఉన్నారు.

ఉలవపాడు: ఉలవపాడు, రామాయపట్నం గ్రామాల్లో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులైన పొక్కిరెడ్డి బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వర రెడ్డిలను గెలిపించాలని సిఐటియు, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం విస్తృతంగా ప్రచారం చేశారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్, ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్‌డి గౌస్ భాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎస్.అరుణ్ కుమార్, యుటిఎఫ్ నాయకులు ఏ.గోపాల్ రెడ్డి, మండల కార్యదర్శి ఎస్. జాలయ్య, మద్దాల శ్రీనివాస్ ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో హోలీ వేడుకలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని అత్తింటివారి పాలెం లో రెండో అంగన్‌వాడీ కేంద్రంలో మంగళ వారం సిడిపిఓ మాధవి సూచనల మేరకు హోలీ వేడుకలను నిర్వహిం చారు. సూపర్ వైజర్ సునీత, అంగన్‌వాడీ కార్యకర్తలు లింగాబత్తిని భారతి, రాధ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అంగన్వాడి సెంటర్ లో ఉన్న పిల్లలు, తల్లిదండ్రులు రంగుల చల్లుకొని సంబరాలు చేశారు. హెూలీ ప్రాధాన్యతను వివరించారు. ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

విద్యుత్ శాఖ అధికారుల దాడులు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలో మంగళవారం విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోట శ్రీనివాసరావు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ వీరయ్య ఆధ్వర్యంలో 33 బందాలు విద్యుత్ మీటర్ల పై దాడులు జరిపారు.2658 సర్వీసులను తనిఖీ చేశారు. 28 కేసులు నమోదయ్యాయి. రూ. 1,37, 500 జరిమానా విధించినట్లు ఎఇ మధుబాబు తెలిపారు. విద్యుత్ మీటర్ల ట్యాం పరింగ్ 8, మాల్ ప్రాక్టీస్ 4, నేరుగా స్తంభాలకు కనెక్షన్ తీసుకున్న వారు 6, అదనపు లోడు వాడుతున్న 10 మందిని గుర్తించినట్లు చెప్పారు.డివిజన్ పరిధిలోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, లైన్ మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్లో తనిఖీ

ప్రజాశక్తి -పొదలకూరు : స్థానికబాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఇన్‌ఛార్జి వై వెంకటయ్య మంగళవారం తనిఖీ చేశారు. హాస్టల్లో మెనూ సక్రమంగా అమలవుతుందా? లేదా? వంట పదార్థాలు అన్ని రుచిగా ఉన్నాయా లేదా? అంటూ విద్యార్థులతో మాటామంతీ కలిపారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు బాగా కష్టపడి చదివి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.ఎస్‌పి బీవీడీ డిగ్రీ కాలేజీలో జగనన్న విద్యా దీవెనకు సంబంధించి పెండింగ్ జాబితాను వెరిఫికేషన్ చేశారు. పొదలకూరు ఏఎస్‌డబ్ల్యూఓ నరసింహారెడ్డి, కన్వీనర్ డి. కొండలరావు, పంచాయతీ సెక్రెటరీ అల్లాబక్షు, హాస్టల్ వార్డెన్ విద్యుల్లత, వెల్ఫేర్ అసిస్టెంట్ మాధవరావు ఉన్నారు.

విగ్రహాన్ని ఢీకొట్టిన టిప్పర్

ప్రజాశక్తి -పొదలకూరు : తెల్లరాయితో అధిక లోడుతో వెళ్తున్న టిప్పర్ మాజీ ఎంఎల్ఎ విగ్రహాన్ని ఢీకొట్టింది. దీంతో ఆ విగ్రహం ప్లాట్ ఫ్లామ్ ధ్వంసమైన సంఘటన పొదలకూరులోని రామ్ నగర్ సెంటర్ లో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల మేరకు ప్రభగిరిపట్నం వద్ద తెల్లరాయి (వైట్ క్వార్ట్జ్) మైనింగ్ నిల్వలు ఉన్నాయి. నిత్యం భారీ వాహనాలు పొదలకూరు మీదుగా కష్టపట్నంకు చేరుతుంటాయి.ఈ నేపథ్యంలో తెల్లరాయి రవాణా చేసే క్రమంలో ఓ టిప్పర్ పట్టణంలోని రామ్ నగర్ సెంటర్ వద్ద నున్న రాపూరు మాజీ ఎమ్మెల్యే నువ్వుల వెంకటరత్నం రాయుడు విగ్రహ ప్లాట్ ఫామ్‌ను బలంగా ఢీకొంది. దీంతో ప్లాట్‌ఫామ్ ధ్వంసమైంది. నిత్యం అధిక లోడుతో ఒకే ఫర్మిట్‌తో తో వాహనాలు నడుస్తున్నాయని సమాచారం. అధికారులు వాటిపై దష్టి పెట్టాలని పలువు కోరుతున్నారు. ఈ సంఘటనపై పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి -కందుకూరు : సెర్ప్ - ఐటిసిఎంఎస్‌కె అధ్వర్యంలో డివిజనల్ స్థాయి స్టాక్ హోల్డర్స్ శిక్షణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సిటిఆర్ఐ హెడ్ అనురాధ, వ్యవసాయ శాఖ ఎడిఎ ఎం శేషగిరి మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్న మార్పులు ఆధారంగా వ్యవసాయంలో ఆచరించాల్సిన అంశాలు, విధానాలు, పద్ధతుల గురించి రైతులు, శాస్త్రవేత్తలు చర్చించారు. నూతన విధానాలు, తక్కువ కాలంలో దిగుబడి వచ్చే పంటలు, రకాలు, మొదలగు వాటితో పాటు నీటి యాజమాన్య పద్ధ తులు, భూసార పరీక్షలు, వాతావరణ పరిస్థితులు అర్థం చేసుకొని, పొలం బడి విధానంలో రైతులందరూ కలసి గట్టుగా వ్యవసాయం చేయాలన్నారు. అప్పుడే మంచి ఫలితాలు సాధించడం జరుగుతుందని చెప్పారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, మార్పులకు అనుగుణంగా సాగు చేయడానికి క్లైమేట్ స్మార్ట్ గ్రామం విధానము ఒక సాధనం అని వక్తలు సూచించారు.ఉద్యాన శాఖ అధికారి బ్రహ్మ, శాస్త్రవేత్త విజయ్ భాస్కర్, ఎపిసిఎన్ఎఫ్‌డిఎస్‌ఎ సునీత, ఐటిసి ఎంఎస్ కెపిఓ భక్తీస్, ఒంగోలు సిడిఎం సునీల్, సెర్ప్ సెక్రటరీ సారధి పాల్గొన్నారు.

పార్లమెంట్ వ్యవస్థలో సుపరిపాలన : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తూ మనల్ని మనం పరిపాలించుకునే సుపరిపాలన, స్వపరిపాలన వ్యవస్థకు నాంధి పలకడానికి పార్లమెంట్ వ్యవస్థ ఎంతో దోహదపడుతోందని కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు పేర్కొన్నారు. మంగళ వారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నగరంలోని టౌన్ హాల్లో జరిగిన మాక్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తూ మనల్ని మనం పరిపాలించుకునే సుపరిపాలన, స్వపరిపాలన వ్యవస్థకు నాంధి పలకడానికి పార్లమెంట్ వ్యవస్థ ఎంతో దోహద పడుతోందన్నారు. ఈ అత్యున్నతమైన పార్లమెంట్ వ్యవస్థ గురించి యువత తెలుసుకోవడం, అవగాహన చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. తొలుత కలెక్టర్ చక్రధర్ బాబు, స్వామి వివేకానంద చిత్రా పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధికారి మహేంద్ర రెడ్డి, సెట్నల్ సి.ఈ.ఓ పుల్లయ్య, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ వెంకటేశ్వర రావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేశ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాక్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని తెలియచేశారు. నగరానికి చెందిన పలు కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

డబ్బుతో జగన్ రాజకీయం

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు : 'ఒక అవకాశం' పేరుతో అధికారాన్ని చేజిక్కించుకున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమ పద్దతిలో గెలిచారని, ప్రస్తుతం మేధావుల (ఎంఎల్‌సి) ఎన్నికల్లో డబ్బుతో రాజకీయం చేస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆరోపించారు. మంగళవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గెలుపును ఆకాంక్షిస్తూ పార్టీ కేడర్‌తో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైసిపి అభ్యర్థుల గెలుపుకోసం ప్రభుత్వం తన అధికార బలాన్ని వినియోగించి కేంద్ర ఎన్నికల కమిషన్ నియమనిబంధనలకు విరుద్ధగా దొంగ ఓట్లను చేర్పించారన్నారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో వైసిపి నాయకులు చేర్పించిన దొంగ ఓట్లను గుర్తించామన్నారు. తిరుపతిలో ఒకే ఇంటి నెంబరుతో 20 ఓట్లు అధికారులు నమోదు చేశారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం ఉద్యోగులను, ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. యువతకు ఉపాధి అవకాశం కల్పించేందుకు పరిశ్రమల స్థాపనకు వచ్చిన వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం వల్ల రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. టిడిపి నాయకులు అబ్దుల్ అజీజ్, పనబాక లక్ష్మి, కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, తాళ్లపాక రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు తనిఖీ

ప్రజాశక్తి -గుడ్లూరు : ఉపాధి హామీ పథకంలో కూలీలు ఉదయం 6 నుంచి 10:30 గంటల వరకు పనిచేసిన ప్రతికూలీకి ప్రతిరోజు సగటున రూ. 250 చెల్లించనున్నట్లు ఎపి డి సంజీవరావు తెలిపారు. గుడ్లూరు మండలం గుండ్ల పాలెం చెమిడిదా పాడు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆయన మంగళవారం తనిఖీ చేశారు. కూలీలతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిర్ణయించిన నిర్దిష్ట సమయానికి పనిచేయాల న్నారు. అలా పని చేయడం వలన ప్రతి ఒక్కరికి 250 కూలీ గిట్టుబాటు అవుతుం దని ఆయన తెలిపారు. ఎనర్జీఎస్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లులతో సమావేశం నిర్వహించారు. కూలీలకు అవగాహన కల్పించి పూర్తి సమయం పని చేయించాలని అందరికీ కూలి గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు తీసు కోవాలని సంజీవరావు తెలిపారు. ఎపిఓ వినయ్ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు మహేష్, హరి నారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల స్లిప్పులను నేటి సాయంత్రానికి నూటికి నూరు శాతం పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కెవిఎన్ చక్రధర్ బాబు ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి చిత్తూరు-నెల్లూరు- ప్రకాశం పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజ కవర్గాల ఎంఎల్‌సి ఎన్నికల ఏర్పాట్లపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ నెల 12వ తేదీ నాటికి పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ అంతర్జాల సౌకర్యం వంటి సదుపాయాలు అన్ని సమకూర్చాలన్నారు. సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మనాద్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

నెల్లూరు : పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని వి.ఆర్.సి.సెంటర్ లోని రావూస్ డిగ్రీ కాలేజ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు "ఆదర్శ మహిళా పురస్కార ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త పి.టి.జగన్నాథన్ హాజరై మాట్లాడారు. మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని కోరారువెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ వి.నాగరాజకుమారి, అవార్డు గ్రహీతలు డాక్టర్ ప్రత్యూష, కె.వరలక్ష్మి, తోట సులోచన, దూభిశెట్టి కళ్యాణి, ఎస్.మాధవి, అవదానం భారతి, యు.అనురాధ, తోట రాజ్యలక్ష్మి లను మొమెంటో, శాలువా, మెడల్, ప్రశంసాపత్రం, కిరీట ధారణతో ఘనంగా సత్కరించారు. ప్యూర్ స్మైల్ చారిటీస్ అధినేత షేక్ పర్వీన్, కె.మురళీమోహన్ రాజు పాల్గొన్నారు.

మాతా శిశుమరణాల నివారణకు చర్యలు

నెల్లూరు : జిల్లాలో మాతా శిశు మరణాలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మాతా శిశు మరణాలపై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన మాతా శిశు మరణాలకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో వైద్యశాఖ అధికారులను ప్రశ్నించి తెలుసుకున్నారు.జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, ఐసిడిఎస్ పీడీ సౌజన్య, డిపిహెచ్ఎన్ఓ భూలోకమ్మ, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్షేత్ర స్థాయి పర్యటన

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరులోని శ్రీ సంస్కృతి పాఠశాలకు చెందిన ప్రీప్రైమరీ విద్యార్థులు మంగళవారం విహార యాత్రలో భాగంగా సిటిఆర్ఐను సందర్శించారు. ఎప్పుడూ ఇల్లు, స్కూల్ వదలని పిల్లలు ఒక్కసారిగా బయట ప్రపంచానికి వెళ్ళేసరికి వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రతి ఒక్కరు అక్కడ ఆ చెట్టు ఏమిటి, ఈ చెట్టు ఏమిటి, ఈ బిల్డింగ్ ఎవరిది, సిటిఆర్ఐ అంటే ఏమిటి, దీని వల్ల ఉపయోగం ఏమిటి అంటూ ప్రశ్నలు వేస్తూ ఉపాధ్యాయులును ఉక్కిరిబిక్కిరి చేశారు. పిల్లలు చాలా ఆనందంగా గడిపారు. పాఠశాల ఛైర్మన్ కొంకా చంద్రశేఖర్ పిల్లలును ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి యాత్రలు పిల్లలకు మానసిక ఉన్నతికి, విజ్ఞాన వినియోగానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ మన్నెం యల్లయ్య నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ పువ్వాడి శ్రీనివాసులు, అకడమిక్ డీన్ టి మల్లిఖార్జున రావు, ఎఓ రబ్బానీ, పిఇటి కోటేశ్వరరావు, ప్రీప్రైమరీ టీచర్స్ పాల్గొన్నారు.



విహార యాత్రలో శ్రీ సంస్కృతి విద్యార్థులు

నియోజకవర్గ అభివృద్ధికి కృషి :తూమాటి

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో అభివద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని ఎంఎల్‌సి తూమాటి మాధవరావు చెప్పారు. మంగళవారం ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రామాయపట్నం పోర్టును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తిచేయాలని ఆలోచనతో ఉన్నారని చెప్పారు. రామాయపట్నం పోర్టు వద్దనే పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సోలార్ ప్లాంటుతోపాటు ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని చెప్పారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాలకొండ వద్ద నిమ్స్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించి మధ్యలో ఆగిపోయిందని, దానిని ఇప్పుడు తిరిగి ప్రారంభించేందుకు తాను ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు సూరం చిరంజీవి రెడ్డి, కొల్లూరి కోండయ్య , తురకా మాధవరావు తదితరులు ఉన్నారు.

పోస్ట్‌మాస్టర్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు మండలం రావూరు పోస్ట్‌మాస్టర్‌పై పై 38 మంది ఆర్‌డి వినియోగదారులు రామాయపట్నం పోస్ట్ ఆఫీస్‌లో ఫిర్యాదు చేశారు. వినియోగదారుల ఫిర్యాదు మేరకు కందుకూరు పోస్టల్ ఎఎస్పి శివాజీ తనిఖీలు నిర్వహించి 38 మంది వినియోగదారులకు సంబంధించి రూ. 2లక్షల 45 వేల ఆర్‌డి నగదు పోస్ట్‌మాస్టర్ స్వాహా చేసినట్లు గుడ్లూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోస్ట్‌మాస్టర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని రావూరు శాంతి నగరం ఏలూరుపాడు గ్రామానికి చెందిన వినియోగదారులు పోస్టల్ కార్యాలయంలో ఆర్ పథకం ద్వారా పొదుపుచేస్తున్నారు. వారి ఖాతా పుస్తకాల్లో నమోదు చేసినప్పటికీ వారి చెల్లించిన డబ్బులు రామాయపట్నం పోస్టల్ కార్యాలయానికి పంపకపోవడంతో అవినీతి విషయం వెలుగుచూసింది. తొందరగా తమకు డబ్బులు ఇప్పించాలని వినియో గదారులు పోస్టర్ ఉన్నతాదికారులకు విజ్ఞప్తి చేశారు.



వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగులు

మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్తు భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకలు నిర్వహించారు. మంగళవారం విద్యుత్తు భవన్ లో నిర్వహించిన ఈ వేడకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఈ బి.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తన ఛాంబర్‌లో మహిళ ఉద్యోగుల సమక్షంలో ఘనంగా ముందస్తు మహిళ దినోత్సవం వేడుకలు నిర్వహించడం చాల సంతోషం గా ఉందన్నారు. జిల్లాలోని మహిళ ఉద్యోగులందరికి ముందస్తు అంతర్జాతీయ మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని మిట్టపాలెం ఎంఎస్ఆర్ కాలనీలో ఉన్న రెండు అంగన్‌వాడీ కేంద్రాలను సిడిపిఓ విజయ కుమారి, సూపర్‌వైజర్ నీలాంబరి మంగళవారం తనిఖీ చేశారు. ప్రీస్కూలు సక్రమంగా నడపాలని పౌష్టిక ఆహారం అర్హులైన వారందరికీ అందజేయాలని వారి ఆదేశించారు. రికార్డులను తనిఖీ చేశారు. అంగన్‌వాడీలు రమాదేవి జ్యోతి పాల్గొన్నారు.

అట్టలు పంపిణీ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ విద్యార్థినులకు అట్టలు, పెన్నుల పంపిణి కార్యక్రమం మంగళవారం జరిగింది. పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షలు త్వరలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేకాధికారిని జాగర్లమూడి గోవర్ధని, సిబ్బంది ఆధ్వర్యంలో హాస్టల్లో సరస్వతి పూజ కార్యక్రమం జరిగింది. పోలినేనిపాలెం పదో వార్డు స్వతంత్ర సభ్యులు ఎండ్లూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో 104 మంది విద్యార్థులకు ఫ్యాట్స్ , పెన్నులు అందజేశారు. దాతను అభినందించారు.

హంజా హుస్సేనుకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి: నెల్లూరు జిల్లా, వైఎస్ఆర్ కడప, తిరుపతి జిల్లాలకు వైసిపి మైనార్టీ సెల్ జోనల్ ఇన్‌ఛార్జ్ సయ్యద్ హంజా హుస్సేనిని నియమించడంతో ఉదయగిరి ఉపసర్పంచ్ ముర్తుజాహుస్సేన్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ గడియాళ్ళ యస్దాని హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నెల్లూరులో సయ్యద్ హంజా హుస్సేని స్వగృహంలో ఆయనను కలిసి పూల మాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మాట్లాడుతూ మూడు జిల్లాలకు జోనల్ ఇన్‌ఛార్జ్, నెల్లూరు జిల్లా వాసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మెన్ ఖాదర్ బాషా ను జోనల్ ఇన్‌ఛార్జ్ సయ్యద్ హంజా హుస్సేని నియమించడం హర్షనీయ మన్నారు. వైసిపి సయ్యద్ హంజా హుస్సేని సేవలను గుర్తించి పార్టీ పదవులు ఇవ్వడంపై ముస్లిం మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఎంసి. డైరెక్టర్ ఖిల్లీ సలీం, బండగానిపల్లి మాజీ సర్పంచ్ అక్కుల్ రెడ్డి, మస్తాన్, బాషా పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-మర్రిపాడు: ఈ ఏడాది వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో మెట్ట ప్రాంతం కావడంతో. ఎండలతోపాటు వడగాలులు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వైద్యాధికారి గోపీనాథ్ అన్నారు. వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు .ముఖ్యంగా వద్ధులు, చిన్న పిల్లలు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని పనుల నిమిత్తం బయటకు వెళ్లిన వారు ఉదయాన్నే వెళ్లి 11 గంటల లోపు ఇంటికి రావాలన్నారు.బయటికి వెళ్లే సమయంలో మజ్జిగ, తాగునీరు ఎక్కువగా ఉపయోగిస్తే వడదెబ్బ నుండి బయటపడవచ్చన్నారు. ఎండలకు నల్లటి సిల్క్ దుస్తులకు దూరంగా ఉండాలని సూచించారు. ఏమైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.

రక్తదానం గొప్పది

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం తుపాన్ నగర్‌కు చెందిన ఓ మహిళకు కావలి ప్రభుత్వాస్పత్రిలో కాన్పు నిమిత్తం బి.పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సంయుక్త సేవా సంస్థను ఆశ్రయించారు.వెంటనే ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేసిన వెంటనే స్పందించారు. పి.భరత్, మొగల్.సమి, షేక్.షరీఫ్‌లు స్వచ్ఛందంగా కావలి ప్రభుత్వాస్పత్రికి వచ్చి హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో రక్త దానం చేయడం జరిగింది. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, ఆస్పత్రి బ్లడ్ బ్యాంకు సిబ్బంది రాజశేఖర్, శివ, ఖాసిమ్ పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న దృశ్యం

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట: కావలి పట్టణ మండల విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో కొండ బిట్రగుంట లో వెలసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం దేవస్థానం ప్రాంగణంలో సుమారు పదివేల మందికి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కావలి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుల పుత్తూరు నాగా చారి, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు అల్లూరి తిరుపాల ఆచారి, కావలి పట్టణ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు హరీష్ ఆచారి, ప్రధాన కార్యదర్శి కుందుర్తి శ్రీనివాసాచారి ,కోశాధికారి అన్నవరపు ఆవిర్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంగయ్య చారి, తీపిండి కమలేష్, మాచవరం గౌరీ శంకర్ , నాగ శివబ్రహ్మం, కందుకూరి లోకేష్ పాల్గొన్నారు.

వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, కొండ బిట్రగుంట గ్రామంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.కార్యక్రమానికి కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి, కుమారుడు సాకేత్ రెడ్డి సతీమణి కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారికి పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, కమిటీ చైర్మన్ శ్రీ రామ్ మాల్యాద్రి ,ఆలయ ఇఒ రాధాకష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జెడ్‌పి హైస్కూల్లో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి-సంగం: స్థానిక జెడ్‌పి హై స్కూల్లో జిల్లా విద్యాశాఖాధికారి గంగా భవాని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.విద్యాబోధన తీరు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై పలు సూచనలు చేశారు. విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా కషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు.జిల్లాలో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు పురోగామి తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.జిల్లాలో 31,600 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని పేర్కొన్నారు.ఏప్రిల్ 3 నుంచి జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఎంఈఓ జానకీ రామ్,హెడ్ మాస్టర్ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు చూపించాలని వినతి

ప్రజాశక్తి-సంగం: స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో అనసూయ నగర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఇళ్ల పట్టాలు ఇచ్చి తమకు స్థలాలు చూపించలేదని తహశీల్దార్ లక్ష్మీ ప్రసన్నకు వినతి పత్రం అందజేశారు.జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ వీరి వెంట వచ్చి లబ్ధిదారుల సమస్య గురించి తహశీల్దార్ కు వివరించారు.తక్షణమే వారి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. అనసూయ నగర్ గ్రామానికి చెందిన లబ్ధిదారుల సమస్య ను కలెక్టర్ దష్టికి తీసుకెళ్తామని తెలిపారు.వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి పలువురు చేరిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు నియోజకవర్గంలో కన్నబాబు నాయకత్వంలో టీడీపీ గూటికి చేరుతున్న నాయకులు... మంగళవారం నెల్లూరు పర్యటనకు వచ్చిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చేనాయుడు ,సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , అబ్దుల్ అజీజ్ సమక్షంలో చేరారు.టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూటూరు మురళీ కన్నబాబు నాయకత్వంలో ఆత్మకూరు మండల నాయకుడు, మాజీ మహిమలురు పీహెచ్ సి చైర్మన్ వల్లూరు వెంకటరమణరెడ్డి తెలుగుదేశంపార్టీలో ఆయన అనుచరులతో చేరారు. వారికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు మెట్టుకురు వెంకటేశ్వర్లు రెడ్డి, వల్లూరు చంద్రమోహన్ రెడ్డి, మెట్టుకురు ప్రభాకర్ రెడ్డి, సోమశిల కాలువ మాజీ చైర్మన్ రాపూరు శేషారెడ్డి,మహిమలురు చెరువు అధ్యక్షుడు మెట్టుకురు చిన రమణారెడ్డి, అల్లంపాటి కొండారెడ్డి, అయిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, మెట్టుకురు రాజగోపాల్ రెడ్డి,పెర్నాముల చారి, షేక్ నాయుడు పల్లి మహబూబ్ బాషా,షేక్ ఖజా రంతుల్లా, షేక్ అశ్రఫ్ అలీ, పెర్నాముల శేఖరాచారి, పినపాల శ్రీహరి, మేకల బాలకొండయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి చంద్రా వెంకట సుబ్బానాయుడు పాల్గొన్నారు.


కండువా కప్పుతున్న అచ్చెన్నాయుడు

మిత్ర పురుగులను కాపాడుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు: వరిలో మిత్ర పురుగులను గణనీయంగా పెంచుకోవచ్చని జిల్లా వనరుల కేంద్రం (డీఆర్సీ) ఏడీఏ మారుతిదేవి సూచించారు. మండలంలోని నార్తురాజుపాలెంలో నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించేలా చేయడమే పొలంబడి లక్ష్యమన్నారు. విచ్చక్షణా రహితంగా పురుగు మందులు వాడడం, రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని చెప్పారు. ప్రత్యామ్నాయ మార్గాలైన జీవ సంబంధ ఎరువులు ఎక్కువగా వాడాలన్నారు. కార్యక్రమంలో కోవూరు ఏడీఏ డీ.సుజాత, డీఆర్సీ ఏఓలు శిరీష, శైలజ, మధురిమ, కొడవలూరు ఏఓ సీహెచ్ఎస్. లక్ష్మి, వీఏఏ శివజ్ఞాన, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు
సమాజంలో దేశ అభివృద్ధిలో పురుషులతో పాటు సమానంగా మహిళలు సహాయ పడుతున్నారు. మహిళలు లేకపోతే దేశ అభివద్దే ఉండదు. మహిళలను చాలా దేశాలు క్రీడా, రాజకీయాల, రక్షణ మంత్రిత్వ శాఖ, సైనిక రంగాలలో ప్రోత్సహించడానికి సహాయ సహాకారాలు అందిస్తున్నారు. ప్రతి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి వారి హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్ 'ఎంబ్రేస్ ఈక్విటీ'.. అంటే లింగ సమానత్వంపై దష్టి పెట్టండని అర్థాన్ని ఇస్తుంది. నెల్లూరు రూరల్ మండలంలోని ఆమంచర్ల ఆర్. బి. కె లో కషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ లలితా శివ జ్యోతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని ముఖ్యంగా వ్యవసాయ శ్రామిక శక్తిలో ఎక్కువ శాతం మహిళలే ప్రముఖ పాత్ర వహిస్తున్నారని తెలియజేశారు. మహిళలు అన్ని రంగాలలో అభివద్ధి సాధించాలంటే స్వయం ఉపాధి మార్గాలను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం మహిళలకు కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ లలిత శివజ్యోతి, గహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ సుజాత, పంటల ఉత్పత్తి విభాగ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ లోకేష్ బాబు పాల్గొన్నారు.


కూరగాయల విత్తనాలు అందజేస్తున్న దృశ్యం

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల గెలుపునకు ప్రచారం


అనంతసాగరంలో పి.బాబురెడ్డి ప్రచారం


మర్రిపాడులో మాట్లాడుతున్న పి.బాబురెడ్డి


ఉదయగిరిలో ప్రచారం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉదయగిరి
శాసనమండలిలో ఉద్యోగ,ఉపాధ్యాయ, నిరుద్యోగుల సమస్యలపై గళం విప్పి పోరాడుతానని పిడిఎఫ్ తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి విస్తత ప్రచారం నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలో విస్తత ప్రచారం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం గతంలో ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని విద్యా రంగంలో మొదటి నుంచి పోరాటాలు ఉద్యమాలు చేస్తున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్వేచ్ఛగా పాఠాలు చెప్పలేని పరిస్థితి దుస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతవిద్య పేరుతో ప్రతిపాఠశాలలో అవుట్ సోర్సింగ్, గెస్ట్ ఫ్యాకల్టీతో తక్కువ వేతనాలు చెల్లిస్తూ ప్రభుత్వం కాలాన్ని నెట్టుకొస్తుందని విమర్శించారు. డిఎస్‌సి ఇవ్వకపోవడంతో విద్యార్థులు నష్టపోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో జారీ చేసిన జాబ్ క్యాలెండర్ అదశ్యమైందని దుయ్యబట్టారు. విద్యా రంగంలో సుమారు 30 వేల పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం వేచి చూసే పరిస్థితి నెలకొందన్నారు. విద్యారంగంలోని అన్ని పోస్టులను భర్తీ చేసి పాఠశాలల మూసివేతను ఆపి అవుట్ సోర్సింగ్ గెస్ట్ ఫ్యాకల్టీలకు మినిమం టైం స్కేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, జులై 31 కి కొత్త పిఆర్సి రావాల్సి ఉన్నా ప్రభుత్వం ఇప్పటివరకు కమిటీని వేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తొందరగా 12వ పిఆర్సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా బాబు రెడ్డి 6 నెంబర్ మీగడ వెంకటేశ్వర్లు 21 నెంబర్ పై మొదటి ప్రాధాన్యతగా 1 నెంబర్ వేయాలన్నారు. అధికారం అవినీతితో గెలవాలని పట్టభద్రులను ఉపాధ్యాయులను పాండ్ ద్వారా బెదిరింపులకు గురి చేస్తున్నారని ఎన్నికల కమిషన్ ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు ఇచ్చే గిఫ్ట్ కు తాయిలాలు ఓటర్లు లొంగకుండా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడే వ్యక్తులను ఎన్నుకోవాలని కోరారు.కార్యక్రమంలో సీనియర్ యుటిఎఫ్ జెవివి నాయకులు దస్తగిరి అహమ్మద్, రామి రెడ్డి, సిఐటియు గౌరవ అధ్యక్షులు వెంకటయ్య, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు యజ్దాని, ప్రజా సంఘ నాయకులు ఫర్దిన్ బాషా, కామాక్షమ్మ, పాల్గొన్నారు.


ఆత్మకూరులో

మర్రిపాడు
పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న పొక్కిరెడ్డి బాబు రెడ్డి మంగళ వారం మండలంలో విస్తతంగా పర్యటించారు. అనంతరం యుటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయులు ప్రజా సంఘాల నాయకుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత మూడు నెలలుగా ఈ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమంలో ముందున్నామన్నారు. పాఠశాలలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశా లల్లోనే ఉపాధ్యాయులను, అధ్యాపకులను, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను కలిసి ప్రభుత్వం చేసే అన్యాయాలకు వ్యతిరేకంగా పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, ఆవాజ్ మండల ఉపాధ్యక్షులు రహంతుల్లా, కార్యదర్శి ఎస్ డి గౌస్ బాషా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య,గంగినేని తిరుపతి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉదయగిరి
ఉపాధ్యాయ గ్రాడ్యుట్ సమస్యల పై పోరాడే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించు కుందామని ప్రజా సంఘం నాయకులు విస్తత ప్రచారం చేశారు. మంగళవారం స్థానిక రోజ్‌దార్ వీధి, సినిమా హాల్ సెంటర్, బ్యాంక్ సిబ్బందితో పట్టభద్రుల ఉపాధ్యాయుల అభ్యర్థులను గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘ నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగ నిర్మూలన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కు నిరంతరం పోరాడుతు నిర్భయంగా సమస్యలపై గళంవిప్పే పిడిఎఫ్ ఎంఎల్‌సి పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలను మొదటి ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు పర్దీన్ బాషా, కామాక్షమ్మ, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ లలిత శివజ్యోతి, గహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ సుజాత, పంటల ఉత్పత్తి విభాగ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ లోకేష్ బాబు పాల్గొన్నారు.

అనంతసాగరం
మండలంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులు పర్యటన చేశారు ఈ సందర్భంగా అన్ని ఉన్నత పాఠశాలలో ప్రయివేటు ఉన్నత పాఠశాలలో కాలేజీల్లో ఉపాధ్యాయులను కలిసి రానున్న శాసనమండలి ఎన్నికల్లో ఉపాధ్యాయులకు పోటీ చేస్తున్న బాబు రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. పట్టభద్రు లు నియోజవర్గం నుండి పిడిఎఫ్ తరఫున పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు అహ్మద్, వెంకటేశ్వర్ రెడ్డి, గోపిరెడ్డి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి సాదిక్, అబ్దుల్ కరీం, నాయబ్ జానీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, సిఐటి మండల కార్యదర్శి రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్కే మస్తాన్, అధ్యక్షులు పెంచలనాయుడు, జి సుబ్బరాయుడు పాల్గొన్నారు.


అనంతసాగరంలో

ఆత్మకూరు అర్బన్
ఈ నెల 13వ తేదీ జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని మంగళవారం ఆత్మకూరు పట్టణంలో పలు ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలలో ఓటర్లను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజు, డి వైఎఫ్ఐ నాయకులు నందా శీనులు మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థులు పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబు రెడ్డి లను గెలిపిస్తే శాసన మండలిలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక , ప్రైవేట్ పాఠశాల టీచర్లు ఇప్పుడు ఉన్న పాఠశాలల నూతన విద్యా విధానంపై గళం విప్పి సమస్యల పరిష్కరించేందుకు కషి చేస్తారని కాబట్టి ప్రతి ఒక్కరూ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఎన్‌డిసిసి బ్యాంక్ రికవరీలపై దృష్టి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఎన్‌డిసిసి బ్యాంకులో తక్కువ వడ్డీతో రుణాలు అందచేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయేగించుకోవాలని జిల్లా కేంద్రం సహకార బ్యాంకు సిఇఒ డాక్టర్ సి.శంకరబాబు పేర్కొన్నారు. మంగళ వారం పట్టణంలోని ఎన్‌డిసిసి బ్యాంకు బిజినెస్, రికవరీస్ , లోన్స్‌పై సహాయ సహకార సంఘాలలో బ్యాంకులలో ఏవిధంగా జరుగుతుంది. అనేదానిపై సిబ్బంది తో రివ్యూ , మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ మనం డిపాజిట్ల పరంగా చూస్తే 529 కోట్లు టార్గెట్ పెట్టుకుంటే ఇప్పటికే 420 కోట్లు టార్గెట్ రీచ్ అవడం జరిగింది. ఎక్కువ రేట్ ఆఫ్ ఇంట్రస్ట్ , ఇతర బ్యాంకు లతో పోలిస్తే 80సంవత్సరాల వయస్సు కలిగిన సీనియర్ సిటిజన్‌లకు 8.25శాతం ఇవ్వ డం జరుగుతుంది. ఈ అవకాశం అందరు సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కొత్త స్కీమ్ తీసుకొని రావడం జరిగింది. అక్టోబర్‌లో ఇచ్చిన టార్గెట్ మార్చి 15లోపుల పూర్తి చేస్తామన్నారు. మొత్తం జిల్లా లో చూసినట్లయితే రూ.550 కోట్లు రుణాలిచ్చామన్నారు.ఎల్టి లౌన్స్ చూస్తే రూ.45 కోట్లు చేశామన్నారు. మార్చి లోపు 50 కోట్లు చేయగలమని తెలిపారు. అనంతరం మహిళ దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిజిఎం..ఆర్. శ్రీనివాసులు ,ఎజిఎం.షేక్ అహ్మద్ బాషా, బ్రాంచ్ మేనేజర్ సిహెచ్. శ్రీనివాసులు, సూపర్‌వైజర్ , జనార్ధన్ రెడ్డి , ఉదయగిరి , వింజమూరు , బుచ్చి , బ్రాంచ్ లు మేనేజర్లు , సూపర్‌వైజరులు , సిఓలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న.శంకరబాబు



ఎంఎల్‌సి 'మేరిగ'కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ :వైసిపి తూర్పు రాయలసీమ పట భద్రుల ఎన్నిలక సందర్భంగా.. మంగళవారం నెల్లూరులోని విపిఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వైసిపి ముఖ్యుల సమావేశానికి ఆయన విచ్చేశారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన మాజీ జెడ్పీ టిసి సభ్యులు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, యువ నాయకులు... నోటి వినయ్ కుమార్ రెడ్డి వైసిపి నాయకులు మేరిగ మురళీని సన్మానించారు.


విద్యార్థి ప్రవీణ్‌ను అభినందిస్తున్న దృశ్యం

క్రీడల్లో విట్స్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కావలి: ఈ నెల4 నుంచి 6వ తేదీ వరకు తిరుపతి జిల్లా గూడూరు ఆది శంకరా ఇంజినీరింగ్ కళాశాలలో అనంతపురం జెఎన్‌టియు ఆధ్వర్యంలో నిర్వహించ బడిన క్రీడా పోటీలలో కావలి విట్స్ కళాశాల బి టెక్ మొదటి సంవత్సరం విద్యార్థి జి. ప్రవీణ్ షటిల్ బాడ్మింటన్‌లో రెండవ స్థానం (రన్నర్ అప్)లో నిలిచి తన ప్రతిభను చాటారు. మంగళవారం కళాశాలలో సదరు విద్యార్థిని కళాశాల చైర్మన్ డి.విద్యాధర్ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ప్రత్యుషా రెడ్డి, ప్రిన్సిపల్ దత్తాత్రేయ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ " వి.వి. సునీల్, ఫిజికల్ డైరెక్టర్‌లు పి. భాస్కర్ రావు, ఏడుకొండలు, తదితర అధ్యాపకులు అభినందించారు.

రసం పీల్చుపురుగులతో అప్రమత్తత

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలో అల్లంపాడు రైతు భరోసా కేంద్రంలో పత్తి పంటను మండల వ్యవసాయాధికారి రామ్మోహన్ పరిశీలిం చారు.పత్తి పంటలో అధికంగా రసం పీల్చు పురుగులైన పచ్చదోమ, పేనుబంక, తెల్లదోమ పురుగులను గుర్తించారు. ఈ పురుగుల నివారణకు మొదటి దశ 20-25 రోజులలో అసిఫేట్ 1.5 గ్రా/1.లీ లేదా అసిటామిప్రైడ్ 0.3 గ్రా/1.లీ నీటిని కలిపి పిచికారి చేయాలని సూచించారు .కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సిహెచ్. పవన్ కళ్యాణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



సిడిపిఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-కావలి: కావలి సిడిపిఒగా కె. సౌజన్య మంగళ వారం బాధ్యతలు చేపట్టారు. సమస్యలను ఎప్పటి కప్పుడు తన దృష్టికొస్తే పరిష్కరిస్తామని తెలిపారు.

